REGD. NO. A. 40 విడి ప్రతి 0-2-0 26-8-55 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 27 :: మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి :: సంచిక 34

# రెండవ ప్రణాళికలోనే సోమశిలను చేర్చాలె!

## ప్లానింగుకమిషన్‌కు, ప్లానింగుమంత్రికి ఆచార్య రంగా లేఖ

### ఉదయగిరి, పొదిలి, దర్శి, కనిగిరికి లాభకరమైన నందికొండ ఎగువ కాలువను త్రవ్వాలనిగూడా విజ్ఞప్తి

మొట్టమొదట ఖోస్లాకమిటీ రూపొందించిన నందికొండ (దక్షిణ) హైలెవల్ కాలువను యథాతథంగా వుంచాలని; అదిలో రూపొందించబడిన హైలెవల్ కాలువ ద్వారా ఉదయగిరి, పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలకు నీటివసతి కల్పించాలని; డ్రాప్సు, గండ్లు ప్రవేశపెట్టి పల్లపుకాలువలనుండి పంపుల (లిఫ్ట్ యిర్రిగేషన్) ద్వారా మెట్టభూములకు నీరు సరఫరాచేయుటకనువుగా పల్లపు కాలువను త్రవ్వాలనే క్రొత్త పథకం ప్రయోజనకారికాదని, పార్లమెంటు సభ్యులు ఆచార్య రంగాగారు ప్లానింగ్ కమిషనుకు, ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగారికి లేఖవ్రాశారు.

రంగాగారు తమ జాబులో యింకా యీ క్రింది విధంగా వ్రాశారు.

“సోమశిల-ప్రాజెక్టుకు సంబంధించి వెంటనే పరిశీలన సాగించాలి. నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టిభంగం కలుగజేయకుండానే రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలోనే కొంతవరకైనా సోమశిల ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించవలసియున్నది.

“అస్సాం, గంగాతీరంలో చేస్తున్న విధంగానే గోదావరి వరదనివారణ పథకాన్నికూడా ఆంధ్రప్రభుత్వమే అమలుచేయడం అవసరం.”

“బుడమేరు, ఉప్పుటేరు, కొల్లేరు వరదనివారణ పథకాలను, అందుకయ్యే వ్యయాన్ని రైతులనుండి 5 లేక 10 వాయిదాలలో వసూలుచేసేవిధంగా, రైతుల విరా శమలక్కుముల క్రిందనే అమలుచేయడం అవసరం.”

## ఆంధ్ర భావతరంగాలు

వారంరోజులపాటు ఆంధ్రదేశంలోగడిపి యిండియన్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్, 20 తేది ఢిల్లీకిపోయారు. ఆంధ్రరాజధానిలోజరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలలో వారుపాల్గొనడంవిశేషం. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం పౌరులకు వారి సందేశాన్ని వినే అవకాశం కల్గింది. భారత ప్రభుత్వాధిపతులు దక్షిణదేశానికి ఎక్కువ సన్నిహితంకావాలనేతలంపే రాజేంద్రప్రసాద్‌గారి యీ పర్యటనకు కారణం. భారతప్రభుత్వం వుత్తరదేశీయుల పలుకుబడి క్రింద వున్నదని, దక్షిణదేశం విస్మరింపబడుతున్నదనే అభిప్రాయం దక్షిణభారతదేశంలో ప్రబలంగా వ్యాపించివుంది. ఈ అపోహను పోగొట్టుటకే హైదరాబాదులో అధ్యక్షుని అధికారనివాసం ఏర్పడడం, ప్రభుత్వానికి అందరూ సమానమనిచెప్పడం జరిగింది. ప్రభుత్వాధిపతులు అన్నిప్రాంతాలతో ప్రత్యక్ష సంబంధం కలిగివుండడం అవసరం గావుంటుంది. రాజేంద్రప్రసాద్‌గారి ఆంధ్రసంచారం యీ బాధ్యతను నెరవేర్చింది.

★

శ్రీ రాజేంద్రప్రసాద్ కార్యక్రమంలో చెప్పుకోదగింది, ఆంధ్రరాష్ట్రంలో ప్రథమ జలవిద్యుత్ కేంద్రమైన మచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవంగావించడం. 19 తేది సింహాచలంలో గవర్నరు త్రివేదిదంపతులు, మంత్రులప్రేమాల ఆంధ్రను కాంతివంతం చేసే యీ విద్యుత్తుకు మీటనొక్కి రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవంచేశారు.

ఇది ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వముల సంయుక్తకృషితో, 23 కోట్లు ఖర్చుతో రూపొందిన అపూర్వ[illegible]. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 1942 లో అంకురార్పణజరిగి, 1946 లో యిరుప్రభుత్వాలమధ్య అంగీకారం కుదిరి, పని ప్రారంభమై, తొమ్మిది సంవత్సరాల అనంతరం, యీనాడు యీ ఫలితం లభించింది. యీ స్కీములో వుత్పత్తికానున్న ఆరు జనరేటర్లలో ఒక్కటిమాత్రం పనిచేయప్రారంభించింది. కొరవవి పూర్తికావలసివున్నవి.

విద్యుచ్ఛక్తివిషయంలో ఆంధ్రదేశం ఎంతో వెనుకబడివున్నది. అందువల్లనే పారిశ్రామికంగా ఏమాత్రం అభివృద్ధికాలేదు. సంవత్సరానికి మనిషి సరాసరి విద్యుత్ వుపయోగం 3000 యూనిట్లు వున్న దేశాలున్నాయి; మనదేశ సరాసరి వినియోగం చూచినా 16 యూనిట్లు; 44 యూనిట్లు సరాసరి వినియోగించుకొనే రాష్ట్రాలుకూడా మనప్రక్కన లేకపోలేదు. కాని ఆంధ్రదేశంలో విద్యుచ్ఛక్తి సరాసరివినియోగం 5 యూనిట్లంటే మనం ఎంత వెనుకబడివుండేది వూహించుకోవచ్చు. ద్వితీయ ప్రణాళిక పూర్తి ఆయ్యేటప్పటికి యీ వినియోగం 20 యూనిట్లకు పెరుగుతుందట. ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రసాదించిన యీ విద్యుత్ ప్రాజెక్టువల్ల, శ్రీకాకుళంజిల్లా మొదలు నెల్లూరుజిల్లావరకువున్న ప్రాంతం దీనివల్ల లాభం పొందుతుంది. పెద్దలు వెలిబుచ్చినట్లు మచ్‌ఖండ్ అవతరణ ఆంధ్రదేశంలో నవశకానికి నాందిగా పరిగణించవచ్చు.

★

ఆంధ్ర - తమిళనాడు సరిహద్దుల విషయమై, కొందరు తమిళ నాయకుల [illegible] ఎక్కువయింది. ఈ వారంలో మద్రాసు శాసనసభలో యీ విషయమై ఒక జడివానకురిసి వెలిసింది. కేంద్ర ప్రభుత్వం నియమించే సరిహద్దుసంఘంతో నిమిత్తం లేకుండా, ఆంధ్ర మద్రాసు ప్రభుత్వాల పరస్పర సంప్రతింపులద్వారా దీనిని పరిష్కరించుకోవచ్చుననే మద్రాసు ప్రభుత్వవైఖరికి నిరసనగా సత్యాగ్రహం ప్రారంభించుటకు కొందరు పూనుకోవడం జరిగింది. ఈ విషయంలో మద్రాసు ముఖ్యమంత్రి చెప్పిన సమాధానం ఎంతో సముచితంగా, గౌరవప్రదంగా, సామరస్యంగా, సుహృద్భావసూచకంగావున్నాయి. మనలోమనం సమస్యలు తేల్చుకునే అవకాశం వున్నప్పుడు, పరాయివారి తీర్పుకు ఎదురుచూడవలసినంత నామోషీపని మరొకటుండదు. అనివార్యమైనప్పుడే అలాంటిది అభిలషణీయం.

ఆంధ్రరాష్ట్రావతరణంలో చిత్తూరుజిల్లా వివాదరహితమైన ప్రాంతంగా పరిగణింపబడింది. అలాంటప్పుడు దానిని తిరుగా తిరగదోడవలసిన అవసరంలేదు. కాని ఆంధ్రప్రభుత్వం దాని పునఃపరిశీలనకు అంగీకరించింది. అధికార్లను గూడా నియమించింది. యిరుప్రభుత్వాలమధ్య సంప్రతింపులు సాగవలసివున్నది. ఇలాంటి సందర్భంలో యీ సత్యాగ్రహ బెదిరింపు యీ సమస్యను మరింత క్లిష్టతరం చేస్తుందిగాని, పరిష్కారానికి దోహదం చేయదు. దీనిఫలితం అప్పుడే తిరుత్తనిలో కనుపించింది. తమిళుల సత్యాగ్రహానికి ప్రతిగా వుద్యమాన్ని లేవదీయుటకు తిరుత్తనిలో జరిగిన మహాసభ నిర్ణయించింది. ఈ విధంగా వుద్రేకాలు పెరిగి, అవాంఛనీయ పరిస్థితులకు దారితీసే అవకాశముంటుంది. అందువల్ల తమిళులు తమ [illegible] కట్టిపెట్టడం అవసరం.

ఈ సరిహద్దుసమస్యా పరిష్కారానికి ప్రాతిపదికగా మద్రాసు ప్రభుత్వం నాలుగు సూత్రాలను సూచించింది. వాటిలో అన్ని బాగున్నవిగాని, 1951 జనాభా లెక్కలనే సరికి, అందులో ఎంత సందిగ్ధమున్నదో అనే అనుమానం ప్రజలకు కలుగుతుంది. ఆంధ్రులు సరిగా నిద్రపోతుండేవారుగాని, తమిళులుమాత్రం 1951 జనాభాలెక్కలు సమూహము చేయడంలో తమ పని చక్కబెట్టుకున్నారు. మద్రాసునగరంలో ఈవిషయంలో స్పష్టమైంది. అందువల్ల, యింకా యీ సూత్రాలకు ఆంధ్ర ప్రభుత్వం తనఅంగీకారాన్ని తెలియచేయలేదు కాబట్టి, తెలుగువారికి అన్యాయం జరుగనిరీతిగా, ఆంధ్రదేశాన్ని ఆనుకొని మద్రాసురాష్ట్రంలోవున్న తెలుగు ప్రజలకు ఆశాభంగం కలుగనిరీతిగా యీ సంప్రతింపులు సాగించి, సామరస్యంగా యీ సమస్యా పరిష్కారానికి పూనుకోవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

★

అస్థిమిత రాజకీయాలకు, వుద్రేకపూరిత వాతావరణానికి ఏర్పాటుజిల్లాలని పెట్టింది పేరు. అందులో విజయవాడ పీఠికకేంద్రం. అందువల్లనే ఆంధ్రరాజధాని విజయవాడలో నెలకొల్పాలంటే, ఒక్కరోజు పరిపాలన శాంతంగా సాగుతుందా అనే సందేహం కలిగింది. కొందరు వెలిబుచ్చిన యీ సంశయం నిరాధారమైనది కాదని, యిటీవలి రెండు సంఘటనలవల్ల స్పష్టంగా బోధపడుతుంది.

విజయవాడ మునిసిపల్ ఛైర్మన్‌గా వుండిన పలపర్తిరావును గద్దెదించారు. ఇది ప్రజా

—తరువాత 8 పేజీలో

జమీన్‌రైతు

26-8-1955 :: శుక్రవారం

## చిన్నపత్రికల దుస్థితి

## జిల్లాకాంగ్రెస్ అధ్యక్షఎన్నిక

## జిల్లా మునసబులు

## కర్నూలుకు బస్సులు

# నెల్లూరు నలుచెరగుల

[విమర్శకుడు]

## వ్యాఖ్యలేని వార్తలు

### రైల్లో మరణం

### బాలభటుల విన్యాసం

# జిల్లాకాంగ్రెస్ అధ్యక్షత

### కాజీపేట - నెల్లూరు రైలు మార్గం

### క్లీనర్ దుర్మరణం

### నరసింహస్వామి నగలదోపిడి

### మల్లి 2 కోట్లు

### జర్నలిస్టుల సమావేశం

### నల్లగొండ చెరువుకు 60 వేలు

### పచ్చిమోసం

# క్రొత్త జిల్లామునసబులు

### రేడియోలో హరికథ

### అపి - ఇపి

### జ్యోతిష విద్వన్మహాసభ

### మాజీ లోకపార్టీవారి పిల్పు

### వీణకచ్చేరి

### సివిల్ లిబర్టీస్

### ఇనవముడుగు కృషి

### విశ్వోదయ క్రీడలు



సోమనాథ్‌లో క్రొత్తగా నిర్మాణమౌతున్న దేవాలయ నమూనా

### సవరణ

### బజారు ధరలు

| | | |
|---|---|---|
| [illegible] | పుట్టి | 240-0-0 |
| జి. బి. 24 | ,, | 255-0-0 |
| [illegible] | ,, | 185-0-0 |
| రాగులు | ,, | 190-4-0 |
| గోధుమలు | ,, | 260-0-0 |
| [illegible] | ,, | 263-0-0 |
| [illegible] | ,, | 30-12-0 |
| [illegible] | [illegible] | 14-0-0 |
| [illegible] | ,, | 23-0-0 |
| [illegible] | ,, | 14-0-0 |
| [illegible] | [illegible] | 2-0-0 |
| [illegible] | ,, | 1-10-0 |
| [illegible] | ,, | 0-12-0 |
| [illegible] | ,, | 0-6-0 |
| [illegible] | ,, | 1-6-0 |

బంగారు-వెండి

| | |
|---|---|
| [illegible] | 62-8-0 |
| [illegible] | 59-0-0 |
| [illegible] | 1-10-6 |

# కాజీపేట-నెల్లూరు రైలు

### నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు చెరువు | 15.85 అడుగులు |
| [illegible] చెరువు | 20.0 ,, |
| సర్వేపల్లి | 6.50 ,, |
| నెల్లూరు అనికట్టుమీద | 3.3 ,, |
| సంగం అనికట్టుమీద | 2.1 ,, |

## కృష్ణ వేణికి 17 నిండు ప్రాణాలు బలి!

### రైతులపై మరొకపన్ను

### చిన్న ప్రధాని, సేతు రాయబారి

